


తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించు

శ్రీ వేంకటేశ్వర వైభవం

నిర్వహణ:	దర్శకత్వం:	సంగీతం:
M. చంద్రమౌళి రెడ్డి - (ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు)	P.D. ప్రసాద్ -	S రాజేశ్వరరావు



శ్రీదేవీ భూదేవీ సమేతుడైన కళ్యాణ శ్రీనివాసుని
నయనానందకర దృశ్యం

ఈ చిత్రంలో....

సుప్రభాత సేవ, అర్చన, తోమాల సేవ, సహస్ర కలశాభిషేకం, కళ్యాణోత్సవం, వసంతోత్సవం ఉయ్యాల సేవ, పవళింపు సేవ, బ్రహ్మోత్సవ, రథోత్సవ, తెప్పోత్సవాలతోపాటు, యిరవై అయిదు సంవత్సరాల కొకసారి జరిగే అష్టబంధన మహా సంప్రోక్షణం మొదలైన అనేక వైభవాలు వున్నవి. శ్రీ స్వామివారికి జరిగే వైభవాలు చూచి తరించండి.

★

శ్రీ వేంకటేశ్వర వైభవము

పాటలు

పాట 1 రచన : ఆత్రేయ

పాడినది : పి. లీల, వసంత

వినుడీ కలియుగ దైవము వెంకటరమణుని వైభవము
కనుడీ శిల్పము లందా గాథను కన్నుల విందగును
జగతి మేలుకై యజ్ఞము చేయు ఋషులను నారదుడు
యజ్ఞ ఫలము ముమ్మూర్తులలో ఎవ్వరికని అడిగె
బ్రహ్మ విష్ణు మహేశ్వరులను పరీక్ష చేయుటకు
భృగుమహర్షిని పంపిరి వారు మూడు లోకములకు
వాణీ వీణా గానలోలుడౌ వనజ గర్భుగాంచె
ఆలయముండదు నీకని శపించె ఆగ్రహించి భృగువు
పరమేశ్వరుడు పార్వతి కౌగిట పరవశించి యుండ
ప్రసాద హీనుడ వౌదువు నీవని శాపమొసగి వెడలె
శేషతల్పమున నారాయణుడు శ్రీసతి లాలనలో

తన రాకను గమనించలేదని తాపసి కోపించి
కమల నాభుని వక్షస్థలిని కాలతన్నినాడు
తన్నిన కాలునొత్తుచు అందరి కన్ను చిదిమినాడు
నా నివాసమౌ మీ వక్షమును నరుడు తన్నినాడు
అచ్చట నాకిక తావులేదని అలిగిపోయే లక్ష్మి
నీవు లేని వైకుంఠమున నేనెటులుందునని
సిరితొలిగిన శ్రీనాథుడు వెంకటగిరిని చేరినాడు ॥వినుడి॥
చీమలు పెట్టిన పుట్టే చివరకు శ్రీపతి నెలవాయె
సామాన్యునివలె ఆకలి దప్పుల కాగలేకపోయె
అలసిన బ్రహ్మ మహేశ్వరులిద్దరు ఆవుదూడలైరి
వేళతప్పక పుట్టనుచేరి పాలుపితికె గోవు
గోవుసంగతి తెలిసి కాపరీ కొట్టబోయినాడు
దేవదేవుడా గోవును కాచి దెబ్బను తిన్నాడు
వల్మీకము విడి వనజనాభుడు వకుళ కడకు చేరి
వరాహస్వామి ఆశ్రమమందున శ్రీనివాసుడాయె

మదపుటేనుగును శ్రీనివాసుడు తరుముచు నొకనాడు
వనవిహారము చేసెడి పద్మావతిని చూచి వలచినాడు
మనసు నిచ్చిన పద్మావతియు మరులుగొన్నదచట
ఎరుకుల సానిగ శ్రీనివాసుడు నగరు చేరినాడు -
పరమాత్మునె మీ కుమారి పద్మ వరించెనోయమ్మా -
కాదనకింక పెండ్లిచేయుడని సోదిచెప్పినాడు
సరియని ఆకాశరాజు దానికి సమ్మతించినాడు
శుకమహర్షిచే శ్రీనివాసునికి శుభలేఖను పంపె
సిరివీడినందున శ్రీనివాసుడు చిల్లిగవ్వలేక
కలియుగాంత మనుదినము వడ్డికాసుల నిత్తునని
వలసిన ధనమును ఋణముగ కుబేరువద్ద తీసుకొనెను
పద్మావతీ శ్రీనివాసుల పరిణయ శుభవేళ
సకల దేవతలు మంగళాక్షతలు చల్లిరి దీవెనగ
శ్రీనివాసుడు భక్తజనులకు శ్రేయము చేకూర్చ
వేంకటేశుడై సప్తగిరులపై వెలసి నిలిచినాడు -

పాట 2

రచన : ఆత్రేయ

పాడినది : ఘంటసాల

ఏడుకొండల శ్రీనివాసా
మూడుమూర్తుల తిరుమలేశా
ఏడేడు జన్మల పాపముల
ఎడబాపి బ్రోచే వేంకటేశా ! ॥ఏడు॥

కోటికి పడగెత్తిన ధనవంతుడు నీ
గుడిముంగిట సామాన్యుడు
కూటికోసం శ్రమపడే నిర్భాగ్యుడు నీ
కృపకెప్పుడూ సమపాత్రుడు ॥ఏడు॥

మమకారాలు వుండరాదని మా
తలనీలాలు తీసుకొందువు
నీదినాదని ఏది లేదని
నిలువుదోపిడి ఒలుచుకొందువు

వెళ్ళునపుడు వెంటరాదని
ముడుపులన్నీ వూడ్చుకొందువు
అడుగడుగున వేదాంతమున్నది నీ
ఆరాధనలో సాధనున్నది ॥ఏదు॥

ఆసేతు సీతాచలము నీవే దైవము
ఆబాలగోపాలమ్ము నిన్నే కొల్తుము
నీ దివ్యమంగళ రూపము మా నిత్యదర్శన తేజము
నీ పాదపద్మ యుగళము సంసారసాగర తరణము

పాట 3 రచన : ఏడిద కామేశ్వరరావు
పాడినది : శ్రీరంగం గోపాలరత్నం

ఒక పిలుపులో పిలిచితే పలుకుతావట
నా పిలుపులో కులుకుతావట
ఆపదమొక్కుల స్వామీ
నీ సన్నిధే నా పెన్నిధి—

క్రొండంత దేవుడవని
కొండంత ఆశతో నీ
కొండచేర వచ్చితిని
అండచేర్చి కాపాడరా– ॥ఒకపిలుపులో॥

అభయహస్త మున్నదట
అభయమూర్తి నీవెయట
అభయదాన మిచ్చినాకు
భవతరణపథమ్ము చూపు–

వడ్డికాసు వాడవట
వడ్డి వడ్డి గుంజుదువట
అసలు లేనివారమయ్య
వెతలుబాపి కావవయ్య ॥ఒక పిలుపులో॥

పాట 4

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. సుశీల

శ్రీ వేంకటాచలవాసా నిను
సేవింతుమో శ్రీ శ్రీనివాసా
పొంగారు హృదయాల, బంగారు ఉయ్యాల
పొందుగ అమరించినామయ్యా –
ఆ ఊయలలోన హాయిగా నీ వూగ
అఖిల జగాలే అలరారునయ్యా –
వరముల నొసగీ సిరులను కురిపించు
కరుణామయుడవు నీవేనయ్యా
నీవున్న సదనమే వైకుంఠ నిలయము
దేవదేవుడవు నీవేనయ్యా –
ఎన్నెన్నో దేశాలవారు నీ పాద
సన్నిధినే చేరినారు –
కో యని పిలిచిన ఓ యని పలికే
కులదైవమని నమ్మినారు – తమ
కులదైవమని నమ్మినారు –॥శ్రీ వేంకటాచలవాసా॥

పాట 5

రచన : సి. నారాయణరెడ్డి

పాడినది : పి. సుశీల, బాలసుబ్రమణ్యం

సప్తశైలవాసా, కరుణాసాగర శ్రీ శ్రీనివాసా
నవరత్నములు పొదిగిన రథమున
నీ వూరేగిన నగరవీధులను
నయనమ్ముల ఆనంద చంద్రికలు
నాట్యమాడెనో జగదీశా – జగదీశా –

పయనించెను పయనించె నీ రథము
ఫలియించెను భక్తుల మనో రథము
ఏమిశోభ; అది ఏమిశోభ !— తర
గెత్తె చిత్తముల క్షీరసాగరము – క్షీరసాగరము – ॥సప్త॥

పాట 6

రచన : ఆత్రేయ

పాడినది : ఘంటసాల

కోటిదీప ప్రభలతో
స్వామి కోనేటి నీటి అలలలో
శతకోటి భక్తుల నయనములలో
తెప్పపై వేంచేయు తిరుపతి రమణా -

దశకంఠు దునుమాడి ధరణిజను చేకొని
పురమునకు అరుదెంచు పురుషోత్తమా, రామా
ఆనాటి పుష్పకము లీనాడు కనులార
కాంచుచున్నామయ్యా కరువుతీర -

కాళింది మడుగున కాళియు శిరమున
చిందులను వేసిన చిన్ని తాండవ కృష్ణ

రేపల్లెలో నాటి దీపావళిని నేడు –
కాంచుచున్నామయా కరువుతీర

స్సృష్టి స్థితి లయ కారణకార్యా
సకల మతాచార సారాచర్య
భవభయ పాపవిమోచనభవ్య
దినకర ఆత్రేయ తేజో దివ్య

రామకృష్ణ గోవింద శ్రీ వేంకటేశ
రామకృష్ణ గోవింద శ్రీ వేంకటేశ
రామకృష్ణ గోవింద
రామకృష్ణ గోవింద
గోవింద....గోవింద....

పాట 7

రచన : ఆత్రేయ
పాడినది : బాలమురళీకృష్ణ

తెర తీయరా
తిరుపతి దేవరా
తెరతీసి నీ వెలుగు కిరణాలు ప్రసరించి
మాలోని తిమిరాలు హరియించి
మము బ్రోవరా, మా భూవరా, తెరతీయరా....

సంపంగి, చంపక పూగ పున్నాగ
పూలంగి సేవలో పొద్దంత చూడగ నీ
పైని మోహము నిత్యము సత్యమై
అహము పోదోలురా ఇహము చేరానురా- ॥తెర॥
ఏలాలవంగాలు
పచ్చ కర్పూరాలు

కలిపిన ఆకాశగంగాజలంతో
అభిషేకమొనరించు అపురూప సమయాన
నేత్రదర్శన మొసగరా—మా కళ్లు తెరపించరా,
తెరతీయరా –

హారతిచ్చేవేళ ఆశ్చర్యమున మేము –
ఎన్నెన్నొ రూపాలు మీలోన చూతుము
శివుడవు, భవుడవు, మాధవుడవు—నీవు
పరతత్వమును తెలుపరా—పరమపదమునుచూపరా—

॥తెరతీయరా । తిరుపతి దేవరా॥

★

స్సాంకేతిక వర్గం

పర్యవేక్షణ :	M. చంద్రమౌళిరెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
రచన :	శ్రీపతి దత్తాత్రేయశర్మ
వ్యాఖ్యాత :	శ్రీ కె. జగ్గయ్య,
దర్శకత్వం :	P. D. ప్రసాద్
కెమేరా :	K. S. ప్రసాద్
ఎడిటింగ్ :	నరశింహారావు
సంగీతం :	S. రాజేశ్వరరావు
వేదములు :	దేవస్థాన వేదపారాయణదారులు
రికార్డింగ్ :	పి. వి. కోటేశ్వరరావు (జెమిని)
నిర్మాణ–నిర్వహణ :	గుళ్లపల్లి నాగేశ్వరరావు
ప్రెస్ డిజైన్సు :	ఈశ్వర్
ప్రెస్ రిలేషన్సు :	కృష్ణమోహన్
ప్రెస్ పబ్లిసిటి :	లక్ష్మి ఎడ్వర్‌టైజర్సు

★
★★

రిలీజ్ :

లక్ష్మీ ఫిలింస్



తిరుమల తిరుపతి దేవస్థానం సమర్పించు

శ్రీ వేంకటేశ్వర వైభవం

K. S. ప్రసాద్ - నిర్మాణ-నిర్వహణ: గుళ్లపల్లి నాగేశ్వరరావు

లక్ష్మీ ఫిలింస్